# చిత్రనిర్మాణము — గులాబీపాన్పుగాదు

— డి. రామానాయుడు

రానినూనెను యిసుకలోంచి తియ్యవచ్చు... లేని కుందేటికొమ్ము కష్టపడి సంపాదించవచ్చు... కాని... ఒక చిత్రం నిర్మించటం మాత్రం యీ రోజున ఎంత కష్టమైనదనో వర్ణించటానికి భాష చాలదు. పూర్తిగా చెప్పటానికి భావనకి అందదు. దాదాపు పది సంవత్సరాలుగా చలనచిత్ర రంగంతో నాకున్న సంబంధంతో పన్నెండు చిత్రాల నిర్మాతగా యీరోజున నేను యీమాట అనగలిగానంటే దీని వెనకవున్న సాధకబాధకాలను పాఠకులు ఊహించుకోవచ్చు...

చిత్రనిర్మాణం అంటే లక్షలతో వ్యాపారం, సంవత్సరాలతరబడి కృషి. నిర్మాత శరీరంలో కొన్ని ధమ్ముల రక్తం. ఒక్కొక్కరి విషయంలో అది ఒక జీవిత త్యాగం.

చిత్ర నిర్మాణానికి ప్రధానంగా ఆర్థిక సదుపాయం. సరే. పొలం, పుట్రా, ఇల్లూ, వాకిలీ తెగనమ్మిగాని, తనకున్న పరువుప్రతిష్ఠలు కుదువ పెట్టిగాని, యేదోవిధంగా దాన్ని సమకూర్చాం అనుకుందాం. ఆపైన తియ్యబోయే చిత్రానికి వ్రాయబోయే కథగురించి అన్వేషణ. యీ అన్వేషణ చాలా రకాలుగా వుంటుంది. మొదట్లో ఎవరు కథ చెబుదాం అని వచ్చినా ఓపిగ్గా వినటం. యీ కథలు చెప్పేవాళ్ళల్లో అనేక రకాలమంది వుంటారు. ఉదాహరణకి ఒక సంఘటన. కథ చెప్పటానికి వచ్చిన ఒక ఉత్సాహవంతుడు ఆవేశంలోకి వెళ్ళి





కె. వి. చలం

పోయి, అరిచి, ఆగ్రహించి, ఏడ్చి, జుట్టుపీక్కుని, బట్టలు చింపుకుని ఎంతో ఆవేశంగా చెప్తారు. ఆ కాసేపు ఆ రాసిన కథలోని పాత్రలన్నీ బహుపాత్రాభినయంచేసి చూపుతారు. విన్నంతసేపూ బాగానే వుంటుంది. తర్వాత ఆలోచిస్తే అందులో రచయిత బహుపాత్రాభినయం ప్రతిభతప్ప మరేంవుండదు. మరోతరగతివారు కథవుంటేకూడా సరైనపంథాలో నడపలేక అవస్థపడతారు. ఇక ఇది పనిగాదని పాఠకుల ఆదరణపొందిన నవలలు, కథలు చదవటం, చదివించటం జరుగుతుంది. ఆ నవలలమీద ఆధారపడి తీసిన చిత్రాలుకూడా ఒకటో అరో మినహాయించి, ఆర్థికంగానూ కళాత్మకంగానూకూడా విజయాన్ని సాధిస్తూనే వున్నాయి. రామాయణంలో పిడకలవేట గాకపోయినా—ప్రస్తావనవచ్చింది గనుక చెప్పాను. స్వీయరచనలు, అనువాదాలు (బెంగాలీ, హిందీ, మరాఠీ, కన్నడ, తమిళ) ఏ భాషవైనా సరే. చదివి, అప్పటికి తగిన ఇతివృత్తం దొరక్కపోయినట్టయితే 'అన్యభాషలలో' బాక్సాఫీసుని బద్దలు కొట్టిన చిత్రాల హక్కులు కొనుక్కొని ఒక కథ తయారుచేయటం. అక్కడికి మొదటి అంకంలో మొదటిరంగం పూర్తయినట్టు.

ఇక ఆ పైన ప్రారంభం అవుతుంది రెండవ రంగం. చిత్రానికి ప్రాణం సంభాషణలు, పాటలు కనుక దానికి తగిన రచయితను వెతకటం. ఈ విషయం ఒరిజినల్ రచయిత సంభాషణలు వ్రాయలేనివాడైతే ఏర్పడుతుంది.

ఆ పైన తగిన సాంకేతిక నిపుణుల సెలక్షన్ ఆటుపైన నటీనటవర్గం ఎంపిక. యీ ప్రాంతానికి వచ్చేసరికి ప్రథమాధ్యాయం సమాప్తం.

http://www.maganti.org/

...వుతుంది

ఇక ఇక్కడినుంచి ప్రారంభం అవుతుంది ...మను ఎనిగుల కార్యక్రమం మంచి స్టూడియో ...గిన సెట్టు నిర్మించటం - అయ్యా పదిమంది ...ద్దల సమక్షంలో పూజచేసి - కొబ్బరికాయ కొట్టి ...శాస్త్రీయంగా ప్రారంభోత్సవ కార్యక్రమం ...నంగా జరిపించామండి ఆపైన ప్రతినిమిషం ...ప్పు ముఖ్యంగా స్టూడియోలో కాల్‌షీటు వేళం ...సమయం ఎనిమిది గంటల కాలం, ఆయా స్టూడియోలో అంతస్తు ననుసరించి, ఎనిమిది ...ంటలకు వెయ్యి రూపాయల నుంచి ...పైనకూడా వుంటుంది అంటే నిమిషానికి రెండున్నర రూపాయలు. నిర్మాతమీద దయతలచి ఆర్టిస్టులు (నటీనటులు) సమయానికి హాజరైనారా ...రేసరి లేకపోతేగంటకు నూటయాభై రూపాయలు హారతి కర్పూరంలా హరించుకు పోతాయ్

ఒక చిత్రం నిర్మిస్తున్నాం అంటే అనేక రకాల వ్యక్తులతో, అనేక భావాల మనుష్యులతో, నిర్మాత వ్యవహరించవలసి వుంటుంది. "పుర్రెకో బుద్ధి - జిహ్వకో రుచి, వారివారి ఆవేశాలు, ఆశయాలు అర్థంచేసుకుని అందుకు అనుగుణంగా నిర్మాత వ్యవహరించాలి అలాకాక ఏ మాత్రం భిన్నంగా జరిగినా సహాయనిరాకరణోద్యమం' ఆరంభం అవుతుంది

ఒకప్రక్క లక్షలకి లక్షలు ఖర్చైపోతుంటే ఏ నిర్మాతకూడా సాధ్యమైనంతవరకు తనయాతన్ని ఎవరికీ చెప్పుకొనటానికి ఇష్టపడడు. సరి మంచి వస్తే అప్పటి పరిస్థితి వేరనుకోండి

ఈ విధంగా రోజుకో యజ్ఞంగా- నిమిషానికో పెళ్ళిగా - అరునెలలో, సంవత్సరమో కష్టపడి నిర్మిస్తాం - అన్నట్టు మర్చిపోయాను యీలోగా తయారవుతున్న చిత్రాన్ని దేశంలో పంపిణీ చేసేందుకు పంపిణీదారులు - (డిస్ట్రిబ్యూటర్లు) తయారయినంతవరకు చిత్రాన్ని చూసి మూడు ప్రాంతాలకు (ఆంధ్ర, సీడెడ్, నైజాం) చిత్రాన్ని పంపిణీ చేసేందుకు చిత్రాన్ని శస్త్రచికిత్స చేస్తారు. చివరకు ఏదో ఒక మొత్తానికి పంపిణీ చేసేందుకు అంగీకరిస్తారు.

దినదినగండం - నూరేళ్ళాయుష్షుగా - నిర్మాత చిత్రం పూర్తిచేసి దేశంమీదికి పంపేటప్పుడు బ్లడ్ ప్రెషర్ - డయాబిటిస్, కేన్సర్ టి బి మొదలైన వ్యాధులన్నీ బాధిస్తున్నట్టు ఆవేదనతో, కన్న కూతుర్ని అత్తవారింటికి పంపే ఆరాటంతో విడుదల చేస్తే, పైసలిచ్చి చిత్రాన్ని చూసిన ప్రేక్షకులు - రంధ్రాన్వేషణకు కూర్చుని, చిత్రాన్ని తూర్పారపడతారు.

నిర్మాతలెవరూకూడా తాము నిర్మించే చిత్రం ఫైలవ్వాలని అనుకోరు ఫైలవకుండా వుండాలని తగు జాగ్రత్తలు తీసుకుంటారు. అయినా నిర్మించే చిత్రాలలో దాదాపు డెబ్భై శాతం ప్రేక్షకుల ఆదరణ పొందలేక బాక్సాఫీసు. విజయాన్ని సాధించలేకపోతున్నాయి ఒక చిత్రం అపజయానికి ఎన్నో కారణాలుంటాయి. తప్పెవరిదైనా ఫలితం అనుభవించేది నిర్మాతే అవుతాడు. ఒక చిత్ర నిర్మాణంలో ఎనిమిది లక్షల నుంచి పదిలక్షలవరకు : బ్లాక్ అండ్ వైట్ పెద్దతారలతో అయితే అందులో సగం కలర్ ప్రింట్స్, అండ్ పబ్లిసిటీకు ఖర్చవుతుంది. అంటే పద్నాలుగులక్షల రూపాయలు. దానికి పంపిణీదారుల కమీషను కలిపి రమారమి పద్దెనిమిది లక్షలు అయితే బాక్సాఫీసు దగ్గర సుమారు యాభై లక్షలు కలెక్టు చేస్తేగాని నిర్మాత కట్టుబట్టలతో మిగలడు ఇది కేవలం నలుపు తెలుపు చిత్రాలవారికే కలరైతే ఆ మొత్తానికి మరో పదిలక్షలు కలపాలి అంటే ఘనవిజయం సాధించిన చిత్రానికి చివరకు నిర్మాతకు మిగిలేది ఓ గుప్పెడు రూపాయలు మాత్రం.

ఇదంతామాకు తెలుసు-నువ్వుచెప్పనక్కర్లేదు అంటారు ఏతావాతా చెప్పవలచిందేమిటంటే నిర్మాతలకు ఎన్నికష్టాలున్నా - నేను నిర్మాతగా వీటితో ఏదీ అనుభవించలేదు మహామహులయిన నటీనటుల నుంచి సాంకేతికనిపుణులనుంచీ, డిస్ట్రిబ్యూటర్ల నుంచీ నా సహాయకవర్గంవరకు నాకెంతో సహకారం లభించింది అందుకునేను సర్వదా వారికి కృతజ్ఞుడ్ని వారందరి సహాయ సహకారాలతో, అభిమానులైన ప్రేక్షకుల ప్రోత్సాహంతో, మరి కొన్ని ఉత్తమతరగతి చిత్రాలు అందించి మీ అందరి ఆశీస్సులు పొందాలని ఆశిస్తూ నామీద అభిమానంతో, నాచిత్రాలను ఆదరించిన ప్రేక్షక లోకానికి హృదయపూర్వక కృతజ్ఞతాంజలి సమర్పిస్తున్నా !

★


# సినీ ప్రపంచం

మద్రాసు నుండి సినిమా రాజకీయాలతో వెలువడే ఏకైక మాసపత్రిక

★ తెలుగు సినిమాల అధోగతికి కారణా లేమిటి ?
★ పరభాషా చిత్రాలకు కార్బన్ కాపీలా ?
★ కాపీ కొట్టడంలో సైతం న్యాయం జరుగుతూవుందా ?
★ నేటి సామాజిక, రాజకీయ పరిస్థితులు చిత్రసీమలోని కుళ్ళుకు మూలకారణాలా ?

ఈ ప్రశ్న లన్నింటికి సహేతుకమైన సమాధానాల కోసం

సినీ ప్రపంచం

చదవండి ! చదివించండి !

**వివిధ శీర్షికలతో, వినూత్న ఆకర్షణలతో రిపబ్లిక్ దినోత్సవ ప్రత్యేక సంచికగా వెలువడుతూంది.**

సంవత్సర చందా రు. 4-50
విడి ప్రతి రు. 0-40 పైసలు

ఏజంట్లు ముందుగానే కాపీలు రిజర్వు చేసుకోండి.
ఏజంట్లులేని ప్రాంతాలలో డిపాజిట్లు కట్టగలిగిన ఏజంట్లు కావలెను.

వివరాలకు :
మేనేజరు, సినీప్రపంచం,
20/4 సౌత్ ఉస్మాన్‌రోడ్డు, మద్రాసు-17.


http://www.maganti.org/

Source: Press Academy Website, Pragati Sachitra Vara Patrika 1972

**Disclaimer:** This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation.

Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan